# విపత్తులు సృష్టించే కాలం ( Trouble making season )

(ఎపిసోడ్ – 38)

ఒరిజినల్ రైటర్ : శ్రీనివాస్ ఓలి

ఆంగ్లానువాదం : నేహా త్రిపాఠి

తెలుగు సేత : డా ॥ సమ్మెట గోవర్ధన్

సెల్ : 9949038471

పాత్రలు

పాయల్ : 12 వ తరగతి విద్యార్థి

దినేష్ : ఎం.ఎస్ సి విద్యార్థి, పాయల్ అన్న

భావన్ : పాయల్ మరియు దినేష్ ల తాతయ్య

దాది : పాయల్ మరియు దినేష్ ల అమ్మమ్మ

ఆచార్య కరణ్ : కళాశాల ఆచార్యులు

ఫాతిమా : భూగర్బ శాస్త్ర పరిశోధన విద్యార్థి

( సిగ్నేచర్ ట్యూన్ – ఫేడ్స్ ఔట్ )

అనౌన్సర్ ( వెల్ కం + రికాప్ + ఇంట్రో ) సుస్థిర అభివృద్ధి కి సంబంధించిన రేడియో సీరియల్ కు హృదయ పూర్వక స్వాగతం. ఈ రోజు ,మనం ప్రకృతికి సంబంధించిన కీలకమైన అంశాల గూర్చి మాట్లాడుకోబోతున్నాం. శ్రోతలారా ఇవి ప్రకృతి రౌద్ర రూపాలైన వరదలు లేదా కరువు తదితరాలను ఎదుర్కోవాల్సిన రోజులు. ఈ రోజు ఎపిసోడ్ లో మనం ప్రకృతి మరియు అభివృద్ధి వేగం మద్య తౌల్యం ఎలా సాధించాలో చర్చిద్దాం. ఇందుకై దినేష్ మరియు పాయల్ సెలవులు గడపడానికి వెళ్ళిన గ్రామానికి వెళ్దాం పదండి.

( సిగ్నేచర్ ట్యూన్ )

( దృశ్యం – 1 )

( ఉదయపు దృశ్యం / పక్షుల కిలకిలారావాలు )

దినేష్ ఆహా....ఇక్కడెంత ప్రశాంతంగా ఉంది.

పాయల్ అవునన్నయ్యా. కాలుష్యం లేదు రణగొణ ధ్వనులు లేవు. ఇంకా రాత్రి మనం చూసిన క్లియర్ స్కై గుర్తుకు తెచ్చుకో. ఆ నక్షత్రాల మెరుపులు ఎంత అందంగా ఉండె.

దినేష్ పాయల్. దయచేసి కిటికీ తీయి. ఉదయం సమయంలో హిమాలయ పర్వత శ్రేణులు బంగారు వర్ణం లో మెరిసిపోతాయని రాత్రి తాతయ్య చెప్పాడు. మనం చూద్దాం. సూర్యోదయానికి సమయం ఆసన్నమైంది. ఆ దృశ్యాన్ని  మనం చూసి ఆనందిద్దాం.

( కలప కిటికీ తెరచిన ధ్వని )

పాయల్ ( బిగ్గరైన మరియు ఉత్సాహం నిండిన గొంతుతో ) చూడు ఎంత అందంగా ఉందో.

దినేష్ అవును. హిమాలయ పర్వత శ్రేణుల పై ఎవరో బంగారు దుప్పటి కప్పినట్లుగా ఉంది. కొన్ని మబ్బులూ ఉన్నాయి. కొద్ది సేపట్లో దృశ్యం మబ్బుల వెనక దాగిపోతుందనుకుంటా.

పాయల్ ఈ అద్భుతమైన దృశ్యం కనుమరుగయ్యే లోగా నేను కొన్ని ఫోటోలు తీసుకుంటా

( ఫోటోలు క్లిక్ చేసిన ధ్వని )

దినేష్ నీకు ఫోటోలు తీసుకోవడంలోనే ఆసక్తి ఉన్నట్లు ఉంది.

( ఎవరో దగ్గరికి నడిచి వస్తున్న ధ్వని )

భావన్ పిల్లలూ. మీరు ప్రొద్దున్నే లేచినట్లున్నారు. మీరు బాగా నిద్ర పోయారా ?

దినేష్ అవును. మేం బాగా నిద్రపోయాం. ఎంతో ఫ్రెష్ గా ఉన్నట్లనిపిస్తోంది. ఢిల్లీ నుండి ఇక్కడికి చేసిన ప్రయాణం అలసట తీరిపోయింది.

పాయల్ నాకైతే ఎంతో రాత్రి దాకా నిద్ర పట్టలేదు. రణగొణ ధ్వనుల మద్యే నిద్రించడం అలవాటు. ఇక్కడెంత ప్రశాంతంగా ఉంది.

( ముగ్గురూ నవ్వడం మొదలెడతారు )

భావన్ మంచిది. ఫ్రెష్ అవండి. మీ అమ్మమ్మ మీ అందరికీ

అల్పాహారం సిద్ధం చేసింది. ఆవిడ పొలాల సందర్శనకు వెళ్ళడానికి సిద్ధంగా ఉంది. మీరు కూడా వస్తారని నిన్న చెప్పారు కదా. అందువల్లే ఆవిడ మీ కోసం ఎదురు చూస్తోంది.

పాయల్ అవునవును.....తొందరగా తయారవుదాం.

దినేష్ తాతయ్య మమ్మల్ని మీరు ఆచార్య కరణ్ వద్దకు తీసుకు వెళతానన్నారు.

భావన్ ( నవ్వుతూ ) అవునవును. లేదని ఎప్పుడూ చెప్పలేదు. మనం వారిని తప్పకుండా కలుద్దాం. జిల్లా కేంద్రంలో ఒక ప్రజావగాహన శిబిరం ఉంది. ఒకవేళ మనకు సమయం మిగిలితే వారిని అక్కడే కలుద్దాం.

దినేష్ ఓ.కే. తాతయ్య. అతడిని కలిస్తే నాకెంతో మేలు కలుగుతుంది.

పాయల్ ( ఆతృతతో ) మేలా ? ఏం మేలు ?

దినేష్ ( నవ్వుతూ ) నువ్వేం విచారించకు పాయల్. నేను మా కాలేజీ ప్రాజెక్ట్ గూర్చి ఆలోచిస్తున్నా. ఈ ప్రాజెక్ట్ విషయంలో అతను నాకెంతో ఉపయోగపడగలరని భావిస్తున్నా.

పాయల్ ( తీవ్రమైన గొంతుతో ) ఓ.కే.

( దృశ్య మార్పిడి సంగీతం )

దృశ్యం – 2

( ఎండిన ఆకులు, పొలాల పై నడుస్తున్న ధ్వని......పారుతున్న నది ధ్వని )

పాయల్ అమ్మమ్మా......పొలాలు దగ్గర్లోనే ఉన్నాయని చెప్పావ్.

అమ్మమ్మ అవును. పొలాలు అంత దూరం ఏమీ లేవు. కానీ నువ్వు అలసిపోయి నట్లున్నావ్.

భావన్ పొలాలను ఇక్కడి నుండి చూడవచ్చు. నదిపై భాగంలో ఉన్నవన్నీ మన భూములే.

దినేష్ అవెంత అందంగా కన్పిస్తున్నాయ్. పాయల్ చూడు. ఇక్కడ గంగ నీరెంతో నిశ్శబ్దంగా వుంది

అమ్మమ్మ మీరు చలి కాలంలో రావడం ఎంతో మంచిదయ్యింది. ఈ రోజుల్లో గంగ నీరు లోతు తక్కువగా, నిశ్శబ్దంగా ఉంటుంది. అదే వర్షాకాలంలో నైతే ఎంతో శక్తి వంతంగా కన్పిస్తుంది. వర్షాకాలంలో నది నీటితో పాటు చెట్ల

కొమ్మలు మరియు పెద్ద రాళ్లు కదిలివస్తుంటాయి. అర్ధరాత్రి కూడా నిద్రపోలేనంత భీకర ధ్వనులు.

పాయల్ — ( ఆశ్చర్యంతో నిండిన ) నిజంగా ???

అమ్మమ్మ — అదిగో ఆ లోయపై భాగంలో పట్టణం ఉందే అదే ఉత్తర కాశి. కొన్ని సంవత్సరాల క్రితం ఆ పట్టణం లోని అధిక భాగాన్ని నది ధ్వంసం చేసింది.

దినేష్ — ఓహ్.....అయితే ఇదేనా ఉత్తర కాశి.

భావన్ — 2013 జూన్, 16,17 తేదీల్లో విపరీతమైన వర్షం కురిసి నది మట్టం పెరిగింది. నదీ తీర ప్రాంతంలో నిర్మించిన ఇల్లు, హొటళ్ళ కు ఎంతో నష్టం వాటిల్లింది.

దినేష్ — అవును....నాకు గుర్తుంది. నేను టెలివిజన్ లో ఆ వార్తలు చూసా. పెద్ద ఇళ్ళు సైతం పేక మేడల్లా పడిపోయాయి. మేము మీతో మాట్లాడే ప్రయత్నం చేశాం కాని ప్రతికూల వాతావరణం వల్ల కాల్ కలవలేదు.

భావన్ — అవెంతో భయంకరమైన రోజులు. అనేక చోట్ల రహదారులు మూసుకుపోయాయి. విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. ఫోన్ కేబుళ్ళు ధ్వంసమై పోయాయి. మా జీవిత కాలంలో అంతటి భారీ వర్షం ఎప్పుడూ చూడలేదు. కేవలం ఉత్తరకాశి మాత్రమె కాదు, ఉత్తర ఖండ్ పర్వత ప్రాంతాలన్నీ భారీ వర్షపాతం వల్ల నష్టాల్ని చవి చూశాయి.

దినేష్ — అవును. ఆ సమయంలోనే కొండ చరియలు పడి కేదార్నాథ్ ధ్వంసమై పోయింది కూడా.

భావన్ — నువ్వు సరిగానే చెప్పావ్ దినేష్. భారీ వర్షం, ఆ తరువాత వచ్చిన వరద కారణంగా అంతా తుడిచి పెట్టుకొని పోయింది. 5000 కు పైగా వ్యక్తులు మరణించారు. ఎన్నో కోట్ల రూపాయల ఆస్థి నష్టం జరిగింది.

దినేష్ — ( ఆశ్చర్యం నిండిన గొంతుతో ) అంత వర్షమా. అలా ఎందుకు జరిగింది ? అంత భారీ వర్షం ఎందుకు కురిసింది?

భావన్ — దాని గూర్చి నాకు ఎక్కువగా ఏమీ తెలియదు. ఆచార్య కరణ్ ద్వారా మిగిలిన సమాచారం తెలుసుకోవచ్చు. అతను ఉత్తర కాశి లోనే ఉంటాడు.

దినేష్ ( తనలో తానే ) అవును. నేనతన్ని ఇతర విషయాలు అడగాల్సి ఉంది.

అమ్మమ్మ నాకు గుర్తుంది. గతంలోనూ భారీ వర్షాలు పడేవి. కాని ఇంత నష్టం నేనెప్పుడూ చూడలేదు.

పాయల్ ఆ రోజుల్లో ఇక్కడ ఎక్కువ మంది ప్రజలు నివశించే వారు కాదు.

అమ్మమ్మ కాదు. ఆ రోజుల్లో ఉత్తర కాశిలో బహుళ అంతస్థుల భవనాలు లేవు. నది చుట్టూతా సాగు భూములే. ఇళ్ళు ఎంతో దూర దూరంగా ఉండేవి. ఇప్పుడు ఎక్కడ చూసినా రోడ్లు, నిర్మాణాలు జరుగుతున్నాయి. కాబట్టి విధ్వంసాన్ని ఎవరూ ఆపలేరు.

పాయల్ కానీ అమ్మమ్మా. రోడ్లు ఎంతో అవసరం. లేకపోతే అభివృద్ధి జరుగుతుందని ఎలా అనుకొంటావ్.

దినేష్ పాయల్. రహదారులు ముఖ్యమైనవే. అయితే రోడ్ల నిర్మాణం చేసేటప్పుడు, అది విధ్వంసానికి దారితీయకుండా జాగ్రత్త వహించాలి. అంటే అభివృద్ధి మరియు ప్రకృతి మధ్య సమతుల్యత సాధించడం చాలా ముఖ్యం.

పాయల్ అమ్మమ్మా. మీరందరూ ఇక్కడ మరికొంతసేపుంటారా ? నేనింటికి వెళ్ళాలనుకుంటున్నా.

భావన్ ఓ.కే. మీరింటికి వెళ్ళండి. మేము తరువాత వస్తాం.

దినేష్ ఓ.కే. తాతయ్య.

అమ్మమ్మ జాగ్రత్త. నది దగ్గరికి వెళ్ళకండి.

దినేష్ అలాగే అమ్మమ్మా. మీరు వీలైనంత తొందరగా రండి. మేము ఆచార్య కరణ్ ని కలవాలి.

భావన్ అవుననుకో.

( దృశ్య మార్పిడి సంగీతం )

దృశ్యం – 3

( అవగాహనా శిబిరం ధ్వని – ప్రజలు మాట్లాడుతుంటారు – లౌడ్ స్పీకర్ ద్వారా ప్రకటనలు )

లౌడ్ స్పీకర్ ధ్వని మీ సమయాన్ని కేటాయించి అవగాహనా శిబిరానికి విచ్చేసిన మీ అందరికీ మా స్వాగతం. ఇక్కడ లభించే సమాచారం మీకు ఎంతో ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాం. భారీ వర్షపాతం మరియు వరదల

సమయంలో అప్రమత్తంగా ఉండాలని మా వాలంటీర్లను అభ్యర్థిస్తున్నాం. ఇక్కడికి వచ్చిన ప్రజలు, శాఖ సిబ్బంది, నిపుణులకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

దినేష్ — ఓహ్.....ఇప్పుడు నాకు తెలిసింది. విపత్తు యాజమాన్య శాఖ అవగాహనా శిబిరం అన్న మాట.

భావన్ — అవును దినేష్. గత వరదల తరువాత ఇటువంటి శిబిరాలు తరచుగా నిర్వహిస్తున్నారు. ఇప్పుడు, మనం ఆచార్య కరణ్ ను కలవడానికి వీలవుతుంది

( ప్రజలు మాట్లాడుతున్న ధ్వని )

భావన్ — చూడండి. ఆచార్య కరణ్ మనవైపే వస్తున్నారు.

పాయల్ — మంచిదన్నయ్యా. లేకపోతే నువ్వెంత నిరాశ పడే వాడివో.

( అడుగులు దగ్గరగా వస్తున్న ధ్వని )

భావన్ — గుడ్ ఈవెనింగ్ సర్. మేం మీ కోసమే చూస్తున్నాం.

ఆచార్య కరణ్ — నేను కూడా మిమ్మల్ని గుర్తు చేసుకొంటున్నాను. మీ కాల్ వచ్చాక నేనిక్కడికి వచ్చా.

భావన్ — అవును ప్రొఫెసర్. నిజానికి మేం ఇంటి నుండి ఆలస్యంగా బయలు దేరాం. అందువల్లే మేం కొంచెం ఆలస్యంగా వచ్చాం. వీడు  నా మనుమడు దినేష్. ఈవిడ నా మనుమరాలు పాయల్.

దినేష్ మరియు పాయల్ — గుడ్ ఈవెనింగ్ సర్.

కరణ్ — గుడ్ ఈవెనింగ్ కిడ్స్. ఈవిడ ఫాతిమా దీది.

దినేష్ మరియు పాయల్ — గుడ్ ఈవెనింగ్ దీది.

ఫాతిమా — గుడ్ ఈవెనింగ్ కిడ్స్.

కరణ్ — భావన్ గారూ...ఫాతిమా ఈ శిబిరం కోసమే వచ్చారు. ఆవిడ పర్యావరణం పై పరిశోధన చేస్తోంది.  ఈ రోజుల్లో ఆవిడ తన పరిశోధన ప్రాజెక్ట్ కై పర్వత ప్రాంతాల్లో ప్రయాణిస్తోంది.

భావన్ — మంచిది. దినేష్ ఎంతో సంతోషిస్తాడు. వాడి ప్రాజెక్ట్ కు కావలసిన ఎంతో సమాచారం లభిస్తుంది.

దినేష్ — ( సంతోషం నిండిన గొంతుతో ) అవును తాతయ్యా.

ఆచార్య కరణ్ — అక్కడ క్యాంటీన్ లో కూర్చుందాం పదండి. అక్కడంత జనం లేరు.

| | |
|---|---|
| భావన్ | అవును సర్. అక్కడైతే బాగుంటుంది.<br>( అందరూ నడుస్తుంటారు – సంభాషణ కొనసాగుతుంది ) |
| ఆచార్య కరణ్ | దినేష్...నువ్వు యం.ఎస్ సి ఆఖరి సంవత్సరంలో ఉన్నావ్ కదా ? |
| దినేష్ | అవును సర్. ఈ రోజుల్లో నేను వాతావరణ మార్పు పై ప్రాజెక్ట్ చేస్తున్నాను 2013 వరదల గూర్చి ఆలోచిస్తున్నాను. |
| ఫాతిమా | వొ . అది చాలా మంచి టాపిక్. మితిమీరిన వర్షాలు, వరదలు మరియు కరువులు. వీటన్నిటికీ వాతావరణ మార్పులతో ప్రత్యక్ష సంబంధం ఉంది.<br>( ప్రజల ముచ్చట్లు ) |
| ఆచార్య కరణ్ | ఇక్కడ చల్లగా ఉంది. మనం కొద్దిగా టీ తాగుదాం. |
| పాయల్ | ( నవ్వుతూ ) సాధారణంగా నేను టీ తాగను. కాని ఈ రోజు తాగుతా. |
| ఆచార్య కరణ | ( కొద్దిగా బిగ్గరగా ) మాకు 5 కప్పుల టీ తెండి.<br>( కొద్ది దూరం నుండి ప్రతిధ్వని ) |
| భావన్ | ఒకే. ఒకే. |
| ఆచార్య కరణ్ | ఫాతిమా...నది కుడి ప్రక్కన చాలా పెద్ద హొటళ్ళుండేవి. కాని అవి 2013 లో వచ్చిన వరదల్లో కొట్టుకొని పోయాయి. |
| ఫాతిమా | అన్ని చోట్లా నేనో విషయం గమనిస్తున్నాను. కాలక్రమంలో నదీ గర్భంలో చాలా చోట్ల ఆవాసాలు నెలకొన్నాయి. ఈ అంశాన్ని వివరించడానికి నా వద్ద కొన్ని పాత ఫోటోలు ఉన్నాయి. పైగా అభివృద్ధి పేరిట అడ్డ దిడ్డంగా కొన్ని నిర్మాణాలు జరిగాయి. |
| దినేష్ | కాని వరదలకు ఇదొక్కటే కారణమా ? |
| ఆచార్య కరణ్ | అనేక కారణాలున్నాయి. ప్రత్యేకించి నదీ పరివాహక ప్రాంతంలో భారీ వర్షపాతం నమోదైనప్పుడు, వరదలకు కారణమౌతుంది. కొండ వాలుల్లో ఆకస్మిక వర్షాలు పడినప్పుడు పరిస్థితి మరింత దిగజారుతుంది. దిగజారిన అడవుల పరిస్థితులూ అందుకు తోడ్పడతాయి. |
| ఫాతిమా | అది నిజం సర్. అశాస్త్రీయ నిర్మాణాల వల్ల కూడా వరదల వల్ల కలిగే నష్టం పెరుగుతుంది. నదీ గర్భంలో నిర్మించిన బహుళ అంతస్థుల భవనం కావచ్చు లేదా అడ్డ దిడ్డంగా వేసిన రోడ్డైనా కావచ్చు. |

| | |
|---|---|
| పాయల్ | కాని అక్కా రోడ్డు వేసే ముందు ఎన్నో సర్వేలు చేస్తుంటారు కదా. |
| ఫాతిమా | నిజమే పాయల్. కాని ఎన్నో నిబంధనలను సరిగా పాటించరు. ఇక వరదలు వచ్చే ప్రాంతాల్లో ఇలాగే జరిగితే...ఫలితాలు ఇలాగే చెడుగా ఉంటాయి. |
| ఆచార్య కరణ్ | వరదలెప్పుడూ నష్టాలనే మిగుల్చుతాయి. ప్రతి సంవత్సరం సుమారు 1500 లకు పైగా ప్రజలు మరణిస్తున్నారు. అలాగే వేలాది జంతువులు తమ జీవితాలను వరదలకు అర్పిస్తున్నాయి.క్షేత్రాల్లోని పంటలు నాశనమౌతున్నాయి. ఇవన్నీ మన ఆర్థిక స్థితి మరియు అభివృద్ధి వేగాన్ని ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తున్నాయి. |
| పాయల్ | కానీ సర్....ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలి కదా. |
| భావన్ | ప్రభుత్వం ఈ విషయమై ఏం చేయగలదు ? |
| ఆచార్య కరణ్ | చర్యలెందుకు తీసుకోదు భావన్ గారూ. భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు నష్టాలను వీలైనంతగా తగ్గించడానికి ప్రభుత్వం కూడా తన స్థాయిలో ఎంతో కృషి చేస్తోంది. ఈ కృషి నిరంతరం కొనసాగుతుంది. మన దేశంలో నేషనల్ ఫ్లడ్ కమిషన్ 1980 లో నియమించబడింది. ఆ తరువాత అనేక కమిటీలు మరియు యూనిట్లు ఈ దిశలో నిరంతరం పనిచేస్తున్నాయి. వరదలు, కరువుల తీరుతెన్నులు, సంబంధిత డాటా నిరంతరం సేకరించి, విశ్లేషణ చేయబడుతోంది. |
| దినేష్ | నిజంగానా ? |
| ఆచార్య కరణ్ | అంతేకాదు. వరద పరిస్థితుల్లో సైతం నదులు ప్రమాద రహితంగా ఉండటానికి ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేస్తోంది. నదులను ఆనుకొని ఉన్న ప్రాంతాల్లో రక్షణ గోడలు నిర్మిస్తోంది. |

| | |
|---|---|
| ఫాతిమా | ఉత్తర ఖండ్ ను ఉదాహరణగా తీసుకొని, 2013 వరదల తర్వాత స్టేట్ డిసాస్టర్ రిలీఫ్ ఫోర్సు ( SDRC ) ను నియమించింది. తద్వారా ఉపశమన చర్యలు వెంటనే చేపట్టే వీలేర్పడింది. |
| భావన్ | అవును, నాకు గుర్తుంది. గత సంవత్సరం ఒక SDRF బృందం మా గ్రామాన్ని సందర్శించింది. వాళ్ళు గ్రామస్థులకు విపత్తుల యాజమాన్యం గూర్చి అవగాహన కల్పించారు. |
| ఫాతిమా | ఆ భారీ వరదల తర్వాత భవిష్యత్తు లో నష్ట నివారణకు సంబంధించి అనేక చర్యలు చేపట్ట బడ్డాయి. ఈ దిశగా ఇప్పటికీ కృషి జరుగుతోంది. హిమాలయ పర్వత ప్రాంతాల్లో రోడ్లు నిర్మించేటప్పుడు, ప్రయాణాలు పాటించడం మరిచి పోరాదని నేషనల్ డిసాస్టర్ మేనేజ్ మెంట్ ఇన్స్ స్టి ట్యూట్ తన నివేదికలో నొక్కి చెప్పింది. అలాగే  మెరుగైన ముందస్తు హెచ్చరికల వ్యవస్థల ఆవశ్యకత వివరించింది. |
| ఆచార్య కరణ్ | అది SDRF కాని లేదా విపత్తుల యాజమాన్య శాఖ యొక్క ఏదైనా యూనిట్ కానివ్వండి, ప్రజలే ప్రాధమిక సమాచార వనరులు. వరదల విషయంలో కూడా ప్రజల నుండే ప్రత్యక్షంగా సమాచార సేకరణ జరుగుతోంది. ఇందు కోసం గ్రామాల్లో వాలంటీర్ల లో ఏర్పరచిన అనేక బృందాలు అవసరమైన సందర్భాల్లో క్రియాశీలమవుతాయి.మాక్ డ్రిల్స్ చేయడం ద్వారా సన్నద్ధత పరీక్షింపబడుతుంది కూడా. |
| దినేష్ | అంటే వరదల వల్ల కలిగే నష్టాలు తగ్గించడానికి ప్రజల భాగస్వామ్యం తప్పని సరన్న మాట. |
| ఆచార్య కరణ్ | నువ్వు చెప్పేది ముమ్మాటికీ నిజం దినేష్. జిల్లా పరిపాలన, విపత్తు యాజమాన్య యూనిట్లు మరియు స్వచ్ఛంద సంస్థలు కలిసి పని చేయడం ద్వారా నష్టాల్ని తగ్గించవచ్చు. వరదల వల్ల నష్టం జరగక మానదు. అయితే యాజమాన్యం సరిగా చేయకపోతే పరిస్థితి మరింత దిగజారుతుంది. |
| దినేష్ | అందువల్లే కావచ్చు. వరద ఉపశమన చర్యల్లో ప్రజల |

అవగాహన మరియు ప్రజల భాగ స్వామ్యానికి ప్రభుత్వం అంత ప్రాధాన్యత ఇస్తుందనుకుంటా.

భావన్ — ప్రొఫెసర్ గారూ...ఇప్పుడు గ్రామాల్లో ఎక్కువ మంది ప్రజలు ఉండటం లేదు. చాలా మంది ప్రజలు పట్టణాల్లో తమ తమ పనుల్లో విరామం లేకుండా ఉంటున్నారు.

ఆచార్య కరణ్ — సంప్రదాయ గ్రామాలు విచ్ఛిన్నమై పోవడం కూడా తీవ్రమైన ప్రభావం చూపుతోంది. వరదల కారణంగా మైదాన ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని బట్టి దీన్ని అంచనా వేస్తున్నారు.

భావన్ — అంటే మీరేం చెప్పాలనుకుంటున్నారు ?

ఆచార్య కరణ్ — అంటే....కొద్ది క్రితం వరకు అనేక ప్రాంతాల్లో చెరువులు సమాజానికి చెంది యుండేవి. ప్రజలందరూ చెరువులను ఉపయోగించుకునేవారు. గ్రామాల్లో ప్రస్తుత పరిస్థితి ఏంటంటే చెరువులు నాశనం చేయబడుతున్నాయి. వాటి స్థానాల్లో గృహాలు నిర్మించబడ్డాయి. వరదల సమయాల్లో చెరువుల్లో పెద్ద పరిమాణాల్లో నీరు నిల్వ చేయబడేది, తద్వారా వరద వల్ల కలిగే నష్టం తగ్గించబడేది

ఫాతిమా — కాని ఒక మంచి విషయం ఏంటంటే.....అనేక రాష్ట్ర ప్రభుత్వాలు చెరువులను పునరుద్ధరించడం మొదలెట్టాయి. తద్వారా చెరువులు తిరిగి నిర్వహించ బడతాయి.

ఆచార్య కరణ్ — అవును. వర్షాలు, వరదలు మరియు జలాశయాలు పరస్పర సంబంధం కలిగి ఉన్నాయి. కొండ ప్రాంతాల్లో క్రమం తప్పిన వర్షపాతం వల్ల స్థానిక నీటి వనరుల లభ్యత పై తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో నీటి వనరులు ఎండిపోగా మరికొన్ని కొత్త ప్రాంతాల్లో నీరంతా బయటికి వెళ్ళిపోతోంది.

భావన్ — గత సంవత్సరం మాకు తాగు నీటికి సైతం కష్టమైంది.

ఆచార్య కరణ్ — భావన్ గారూ. వరదల వల్ల జరిగినంత నష్టం, నీటి కొరత అదే కరువుల వల్ల కూడా జరుగుతోంది. వరదలతో పాటు, కరువులు సైతం పర్యావరణవేత్త లను ఆందోళనకు గురిచేస్తోంది. హిమాలయ ప్రాంతాల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వరదలు మరియు కరువు వల్ల, వర్షపాతం క్రమం తప్పుతోందని శాస్త్రజ్ఞులు ఊహిస్తున్నారు.

| | |
|---|---|
| ఫాతిమా | మీరు నిజం చెప్పారు సర్. ఈ రోజు దేశంలోని 250 కి పైగా జిల్లాలు కరువు గుప్పిట్లో చిక్కుకున్నాయి. అయినప్పటికీ కరువు పీడిత ప్రాంతాలకు నీరు చేర్చడానికి అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందించేందుకు కృషి జరుగుతోంది. |
| భావన్ | కాని మా గ్రామానికి నీరందించేందుకు ఎలాంటి ప్రయత్నమూ జరగడం లేదు. నీరు తెచ్చుకోవడానికి మేం ఎంతో దూరం వెళ్ళాల్సి వస్తోంది. |
| ఫాతిమా | ( చిరునవ్వుతో ) అంకుల్ మీ ప్రాంతంలో ఎంతో నీరుందిగా. |
| | ( అందరూ నవ్వుతారు ) |
| ఆచార్య కరణ్ | చూడండి. ప్రకృతి మన దేశానికెంతో ఇచ్చింది. నీటి రిజర్వాయరుగా హిమాలయాలు, వందలాది నదులు, చెరువులు మరియు సరస్సులు. ఇవన్నీ ఉన్నప్పటికీ మనం నీటి యాజమాన్యం సరిగా చేయలేక పోతున్నాం. నిజానికి మనం అభివృద్ధి బాటలో ప్రకృతి నియమాలను పట్టించుకోలేదు. |
| దినేష్ | మీరు ముమ్మాటికీ నిజం చెప్పారు సర్. ఇక్కడ నీటి సమస్య లేదు. కాని పట్టణాలు, నగరాల్లో మేం ప్రతి నీటి చుక్కకి పోరాటం చెయ్యాల్సి ఉంటుంది. ముఖ్యంగా వేసవిలో. |
| ఫాతిమా | మన దేశంలో తలసరి నీటి లభ్యత నిరంతరంగా తగ్గిపోతుంది. ఈ డైరీ నుండి మీకు కొన్ని గణాంకాలు చెబుతా ( పేజీ త్రిప్పిన ధ్వని ). 1951 లో మన దేశంలో తలసరి నీటి లభ్యత 5177 క్యూబిక్ మీటర్లుండగా, ప్రస్తుతం ఇది 1600 బ్యూబిక్ మీటర్ల కన్నా తక్కువగా ఉంది. ఇక 2050 నాటికి తలసరి నీటి లభ్యత 1400 క్యూబిక్ మీటర్లకు పడిపోగలదని శాస్త్రజ్ఞులు అంచనా వేసారు. |
| భావన్ | రెడిక్యులస్, ఒక చోట భారీ వర్షాలు కురిసి వరదలు రావడం, మరో చోట పూర్తిగా పొడిబారి పోవడం. |
| ఫాతిమా | అదేలాంటి పరిస్థితైనా కానివ్వండి. దాన్ని ఎదుర్కోవడం మన బాధ్యత. ప్రకృతికి హాని కలిగించని అభివృద్ధి |

| | |
|---|---|
| | నమూనాలను అనుసరించడమే దీనికి సులభమైన పరిష్కారం. అడవులు నామరూపాల్లేకుండా పోవడం. కాలాలు గతి తప్పడం. ఈ వ్యత్యాసాన్ని మనమే గమనించవచ్చు. |
| భావన్ | నువ్వు చెప్పింది నిజం ఫాతిమా. గతంలో భారీ వర్షపాతం తర్వాత కొండ చరియలు కొద్దిగానే విరిగిపడటం గుర్తుంది. కాని నేడు కొద్ది పాటి వర్షం తరువాత కూడా కొండచరియలు విరిగిపడటం సాధారణమై పోయింది. |
| దినేష్ | తాతయ్య అలాగే జరుగుతుంది. వృక్షాలు లేకపోతే నేల వదులైపోయి కొండ చరియలు విరిగి పడతాయి. మేం ఢిల్లీ నుండి ఇక్కడికి చేరే దారిలో ఎన్నో కొండ చరియలు విరిగిపడ్డ సంఘటనలు చూశాం. |
| పాయల్ | అవును తాతయ్య. కొండ చరియ విరిగిపడటం వల్ల ఒక దగ్గర మా బస్సు కదలలేని పరిస్థితి ఏర్పడింది. |
| ఆచార్య కరణ్ | అది కరువు లేదా వరద కావచ్చు. వాతావరణ వలయంలో వస్తున్న మార్పులు, అదపు తప్పిన వర్షాలు నేటి చేదు నిజాలై పోయాయి. వరదలు ఎప్పుడూ నష్టం కలిగించనప్పటికీ, విశాల ప్రాంతాలకు ప్రయోజనకరం కూడా. వరద నీటితో పాటుగా హిమాలయ ప్రాంతాల నుండి వచ్చిన సారవంతమైన నేల, మైదాన ప్రాంతాల్లోని నేలను సారవంతం చేస్తుంది. |
| ఫాతిమా | మీరు ముమ్మాటికీ నిజం చెప్పారు. మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పంటలు నాటడం, సాగు విధానాల్లో మార్పులు చేయడం ముఖ్యం. నేలలో తేమ శాతం తగ్గితే కూడా తదనుగుణంగా పంటల్లో మార్పులు చేయాలి. వాతావరణ మార్పుల వల్ల పంటలు మరియు విత్తనాల వినియోగం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకొంది. అప్పుడే మనం ప్రస్తుత పరిస్థితులకు తగినట్లుగా సంసిద్ధ మవగలం. |
| దినేష్ | ఫాతిమా అక్కా ఈ సమాచారమంతా నా ప్రాజెక్టుకు ఎంతో ఉపయోగపడుతుంది. |
| ఫాతిమా | ( నవ్వుతూ ) ఓహ్. పరిశోధన అంతా నేను చేస్తుంటే ఫలితాలన్నీ మీకు దక్కుతున్నాయి. ఇది న్యాయం కాదు. |

( అందరూ నవ్వుతారు )

( దూరం నుండి ధ్వని ) సర్....టీ సిద్ధంగా ఉంది...ఇప్పుడు పంపమంటారా.....

| | |
|---|---|
| ఆచార్య కరణ్ | మేం సంభాషణలో పడి టీ ఆర్డర్ చేసిన విషయమే మరిచాం. ( బిగ్గరైన గొంతుతో ) తప్పకుండా. దయచేసి పంపించండి. |
| పాయల్ | సర్....నాకు ఆకలౌతుంది కూడా. |
| దినేష్ | పాయల్. ఇంతకు ముందు నువ్వు టీ తాగనని అన్నావ్ కాని ఇప్పుడు ఆకలంటున్నావ్. ప్రస్తుతానికి టీ తీసుకొని నీ ఆకలిని ఓర్చుకో. |

( అందరూ నవ్వుతారు )

( దృశ్య మార్పిడి సంగీతం )

| | |
|---|---|
| ప్రశ్నలు – జవాబులు | |
| 1 ప్రశ్న | మనదేశంలో నేషనల్ ఫ్లడ్ కమిషన్ ఏ సంవత్సరంలో నియమించబడింది ? |
| జ. | 1980 |
| 2 ప్రశ్న | 1951 లో మన దేశంలో తలసరి నీటి లభ్యత ఎంత ? |
| జ. | 5177 క్యూబిక్ మీటర్లు. |